మరోసారి ఆశీర్వదించండి

బీజేపీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి

గోల్నాక, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే తనను మరోసారి ఆశీర్వదించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ సికింద్రాబాద్ అభ్యర్థి జి. కిషన్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి గోల్నాక డివిజన్‌లో రోడ్ షో నిర్వహించారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన అంబర్‌పేట ప్రజలు ఎన్నికల్లో భారీ మెజారిటీ ఇస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి సి. కృష్ణాయాదవ్, గోల్నాక డివిజన్ అధ్యక్షుడు మూల రవీందర్‌గౌడ్, నాయకులు కేసరి నర్సింగ్‌రావుయాదవ్, మరికంటి కృష్ణంరాజు, ఆర్.వి.ఎల్. రమేష్, రవీందర్, ఎస్. రాజేష్ ఈశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మోదీ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

అంబర్‌పేట: మోదీ సంక్షేమ పథకాలే ఎన్నికల్లో తనను గెలిపిస్తాయని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా జీపుయాత్ర నిర్వహించారు. కేంద్రమంత్రిగా, సికింద్రాబాద్ ఎంపీగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు. బీజేపీ నాయకులు యశ్వంత్, నాగభూషణంచారి, కృష్ణముదిరాజ్ పాల్గొన్నారు.

అంబర్‌పేటలో అభివృద్ధిని చూసి కిషన్‌రెడ్డిని గెలిపించాలి

నల్లకుంట: అంబర్‌పేట నియోజకవర్గంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చేసి లోక్‌సభ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటేసి బీజేపీ సికింద్రాబాద్ అభ్యర్థి కిషన్‌రెడ్డిని గెలిపించాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్. మహేష్‌కుమార్ కోరారు. ఆదివారం నల్లకుంట డివిజన్ నర్సింహబస్తీ, అంజయ్యనగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కిషన్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని మాజీ కార్పొరేటర్ వనం రమేష్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నల్లకుంటలో కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జీపుయాత్రలో ఆయన పాల్గొన్నారు. కమలం గుర్తుకు ఓటువేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేష్‌గౌడ్, పెంటం రాజు, కె. రాంచందర్‌గుప్తా, తిరుమల్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో కరపత్రాల పంపిణీ

ముషీరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ముషీరాబాద్‌లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ బీజేపీని గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు నవీన్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు బద్రినారాయణ, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


అంబర్‌పేట పటేల్‌నగర్‌లో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

బీజేపీని గెలిపించండి : ఎమ్మార్పీఎస్

రాంనగర్: ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీని మాదిగలు ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మార్పీఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి గజ్జెల రాజశేఖర్ కోరారు. ఆదివారం రాంనగర్ డివిజన్ కృష్ణానగర్‌లో కిషన్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ జరుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు చిలుక ఎల్లయ్య, ఎస్. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ముషీరాబాద్‌లో కరపత్రాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్


నల్లకుంటలో మహిళకు కరపత్రం అందజేస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్. మహేష్‌కుమార్


కిషన్‌రెడ్డికి మద్దతుగా రాంనగర్ కృష్ణానగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి గజ్జెల రాజశేఖర్ తదితరులు


ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో బీఆర్ఎస్ నాయకుడు బాబర్ తదితరులు

అసంతృప్తిని వీడండి.. పార్టీ బలోపేతానికి కృషి చేయండి

● ఎమ్మెల్యే ముఠాగోపాల్

ముషీరాబాద్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): అసంతృప్తిని వీడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీఆర్ఎస్ నేతలకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. భోలక్‌పూర్‌కు చెందిన మైనారిటీ కమిటీ నాయకుడు బాబర్ అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నారని ప్రచారం జరగడంతో భోలక్‌పూర్ డివిజన్‌అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో బాబర్, అతడి అనుచరులను ఎమ్మెల్యే వద్దకు తీసుకెళ్లి చర్చలు జరిపి బుజ్జగించారు. ముఠాగోపాల్ మాట్లాడుతూ.. అధికారంలో లేమని అధైర్యపడొద్దని, పార్టీ శ్రేణులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో భోలక్‌పూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ అలీ, మైనార్టీ కమిటీ నాయకులు మున్వర్‌చాంద్, జావిద్‌ఖాన్, భోలక్‌పూర్ డివిజన్ మైనార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి జబ్బార్, సీనియర్ నాయకుడు శ్రీధర్‌చారి పాల్గొన్నారు.

హనుమాన్ యాత్రలో డీజేలకు అనుమతి లేదు

● నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు : సీఐ రాజు



కవాడిగూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 23వ తేదీన హనుమాన్ విజయయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు సీఐ డి. రాజు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. యాత్ర ప్రశాంతంగా జరిగేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్, భక్తులు సహకరించాలని కోరారు. హనుమాన్ యాత్రలో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

రేపు హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు తదితరులు

బర్కత్‌పుర, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ ఈ నెల 23న నిర్వహిస్తున్నామని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు తెలిపారు. ఆదివారం కాచిగూడలో బజరంగ్ సేన రాష్ట్ర కార్యాలయంలో బైక్ ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కోఠిలో హనుమాన్ వ్యాయామశాల నుంచి తాడ్‌బంద్ హనుమాన్ మందిరం వరకు బైక్ ర్యాలీ కొనసాగుతుందన్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని, దాదాపు వెయ్యిమంది కార్యకర్తలు ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో బజరంగ్ సేన సలహాదారుడు వినయ్‌తివారి, సంయుక్త కార్యదర్శి సునీల్ అగర్వాల్, నాయకులు మనోజ్, అభియాన్, రవి, రామేశ్వర్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వివేక్‌నగర్‌లో కూలిన చెట్టు.. తప్పిన ప్రమాదం

చిక్కడపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): వివేక్‌నగర్‌లో ఆదివారం రాత్రి చెట్టు కూలిపోయింది. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. చెట్టు కూలి విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ డీఆర్ఎఫ్ సిబ్బందిని పిలిపించి కూలిన చెట్టును తొలగించారు. అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

ఆంజనేయస్వామి ఆలయంలో చండీహోమం

చిక్కడపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం చండీహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాపిత దేవతాహోమం, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

సామాజిక ఉద్యమకారుడు కందుకూరి


కందుకూరి వీరేశలింగానికి నివాళులర్పిస్తున్న దామోదర్, జనార్దనమూర్తి తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సామాజిక ఉద్యమకారుడు కందుకూరి వీరేశలింగం అని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోలేటి దామోదర్ గుప్తా అన్నారు. త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా దామోదర్‌గుప్తా మాట్లాడుతూ.. వితంతు వివాహాలు జరిపించి మహిళల విద్య కోసం వీరేశలింగం కృషి చేశారని అన్నారు. పత్రికా సంపాదకులుగా, రచయితగా సమాజంలో చైతన్యం కోసం జీవితం అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. సాహితీకిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు, బీజేపీ నేత, సామాజిక కార్యకర్త నైషధం సత్యనారాయణమూర్తి, గానసభ పాలకమండలి సభ్యుడు బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

● ప్రధాని మోదీకి ఆర్. కృష్ణయ్య లేఖ

రాంనగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్రమోదీకి రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆదివారం లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలను బీసీ భవన్‌లో వివరించారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో బీసీలకు రాజ్యాంగ పరంగా రావాల్సిన వాటా రావడం లేదని లేఖలో వివరించామన్నారు.



లలిత గీతాలు ఆలపిస్తున్న గాయకులు

అలరించిన లలితగీతాలు

చిక్కడపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మనసును హత్తుకునేవి లలితగీతాలని రాష్ట్ర ట్రెజరీస్, అకౌంట్స్ డిప్యూటీ డైరెక్టర్ జి. వసుంధర అన్నారు. నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి త్యాగరాయగానసభలో ప్రముఖ లలిత సంగీత గాయని ఏపీ సావిత్రి స్మారక లలితగీతాల పోటీల రజతోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. లలితగీతాలకు ఆకాశవాణి ప్రాముఖ్యం ఇచ్చిందన్నారు. పాతిక సంవత్సరాలుగా నవ్యనాటక సమితి పోటీలు నిర్వహిస్తూ ఎందరో యువ కళాకారులను ప్రోత్సహిస్తోందని అభినందించారు. సంగీత కళాకారులు తాడేపల్లి లోకనాథశర్మ, ఆనందమోహన్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. లలిత గీతాల రచయిత, గాయకుడు కృష్ణమోహన్, గాయని సురేఖ, శశికళాస్వామి, ఆచార్య ఫణీంద్ర, సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్‌ను గెలిపించండి

రాంనగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో బస్తీలు, కాలనీల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి తనకు ఓటు వేసి గెలిపించాలని పద్మారావుగౌడ్ కోరారు. బీజేపీ, కాంగ్రెస్ ఇస్తున్న వాగ్దానాలను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ.. పద్మారావు గౌడ్‌ను గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్లు కె. పద్మావతీడీపీరెడ్డి, బి. వెంకటరెడ్డి, నాయకులు చంద్రమోహన్, మోర శ్రీరాములు ముదిరాజ్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ముఠా జైసింహ

ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం చేయండి

ముషీరాబాద్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి టి. పద్మారావుగౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకుడు ముఠా జైసింహ కోరారు. ఆదివారం ముషీరాబాద్ ఆర్యవైశ్య భవన్‌లో భోలక్‌పూర్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో డివిజన్ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముఠా జైసింహ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ముఠాగోపాల్ చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కాలనీలు, బస్తీలో ప్రచారం చేయాలని కోరారు. వై. శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. పద్మారావుగౌడ్ గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శులు షరీఫ్, రహీం, సీనియర్ నాయకులు రెబ్బరామారావు, షకీల్, డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్‌అలీ, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయండి


కాంగ్రెస్ నేతలతో మాట్లాడుతున్న దానం నాగేందర్

రాంనగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా కృషిచేయాలని ఆ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ సూచించారు. ఆదివారం ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు జీఎన్. కేశవ్, కన్నా డానియేల్, వై. శ్రీనివాస్, అభిషేక్‌రెడ్డి, సమద్, రాజు, అంజయ్య గౌడ్, ఆర్. శ్రీకాంత్, బల్వంత్, వేణుగౌడ్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలన్నారు. పనిచేసే వారికి పార్టీలో పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 24న నామినేషన్ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని సూచించారు. కార్యక్రమంలో శేఖర్, విజయ్, నర్సింగ్, పాషా, బాబుగౌడ్, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీపీసీసీ క్రిస్టియన్ సెల్ ఇన్‌చార్జిగా ఎస్తేర్‌రాణి



చిక్కడపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ క్రిస్టియన్ సెల్ ఇన్‌చార్జిగా గాంధీనగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఎస్తేర్ రాణి నియమితులయ్యారు. ఏఐసీసీ మైనార్టీసెల్ జాతీయ కన్వీనర్ ఇమ్రాన్ ప్రతాప్‌గడి ఆమె నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్తేర్‌రాణి మాట్లాడుతూ.. క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

'కిషన్‌రెడ్డి మాటలు అబద్ధం'

గోల్నాక, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేశామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెబుతున్న మాటలు అబద్ధమని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి ప్రజలను మోసం చేస్తున్న ఆయనకు లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కె. అనిల్‌కుమార్ అన్నారు. ఆదివారం బాగ్‌అంబర్‌పేటలో యూత్ కాంగ్రెస్ నాయకులు రావుల సుధాకర్, వై.సందీప్‌గౌడ్, పి.భరత్, ఎం.సతీష్‌కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి రాష్ట్రానికి తీసుకొచ్చిందేమీ లేదని, చేసిందేమీ లేదని విమర్శించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవా చేశారు.

వరల్డ్ రికార్డు కోసం కరాటే ప్రదర్శన 24న

బర్కత్‌పుర, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 24న వరల్డ్ రికార్డు కోసం కరాటే ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ డాక్టర్. జీఎస్. గోపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కరాటే ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. అకాడమీ కార్యాలయంలో బుధవారం ఉదయం 7 గంటలకు ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. 24 కిక్‌లతో 24 సెకన్లలో 24 నాపరాళ్లను బ్రేక్ చేసి వరల్డ్ రికార్డ్ స్థాపించనున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 24 వరల్డ్ రికార్డు సంస్థలు కార్యక్రమంలో పాల్గొంటున్నాయన్నారు. కార్యక్రమంలో మహావీర్ ఫొటో ఎంపోరియం అధినేత సమీర్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ రాజా, కరాటే మాస్టార్లు నర్సింగ్‌రావు, శ్యామ్‌కుమార్, అమృతారెడ్డి, మహేందర్, జాకీర్, యోగిని, షైని, ప్రణీత్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం


యాదమ్మ

కవాడిగూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): పనికి వెళ్లిన మహిళ కనిపించకుండాపోయింది. గాంధీనగర్ పీఎస్ పరిధిలో సీసీనగర్‌కు చెందిన యాదమ్మ(44) ఈనెల 12వ తేదీ ఉదయం పనికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఆమె ఆచూకీ లభించకపోవడంతో భర్త దేవయ్య ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్‌బీఐ కాంట్రాక్టు వర్కర్లకు కనీస వేతనం రూ. 30 వేలు ఇవ్వాలి

యూనియన్ జాతీయ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్

రాంనగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) కాంట్రాక్టు వర్కర్లకు కనీస వేతనం రూ. 30 వేలు ఇవ్వాలని, 8 గంటల పని విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఎస్‌బీఐ కాంట్రాక్టు వర్కర్ల యూనియన్ జాతీయ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆగస్టులో ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో ఎస్‌బీఐ కాంట్రాక్టు వర్కర్ల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఏడు వేలమంది కాంట్రాక్టు వర్కర్లు ఎస్‌బీఐలో విధులు నిర్వహిస్తున్నారని, వారందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకు యాజమాన్యం వర్కర్లకు 30 రోజుల వేతనం విడుదల చేస్తుండగా కాంట్రాక్టర్ మాత్రం 26 రోజుల వేతనం చెల్లిస్తున్నాడని ఆరోపించారు.

కార్యక్రమంలో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేష్, పాండు, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, నాయకుడు సాయి తదితరులు పాల్గొన్నారు.


ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు

నేటి నుంచి ముత్యాలమ్మ దేవాలయ

విగ్రహ శిఖర పునఃప్రతిష్ఠాపన

అంబర్‌పేట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ముత్యాలమ్మ దేవాలయ విగ్రహ శిఖర పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు జరుగుతుందని దేవాలయ కమిటీ అధ్యక్షుడు డి. నర్సింహ తెలిపారు. విగ్రహ శిఖర పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం ఆహ్వాన పత్రికను ఆదివారం కమిటీ సభ్యులు రమేష్, ఆంజనేయులు, శ్రీనివాస్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. సోమవారం ఉదయం(గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభమవుతుందని, బుధవారం విగ్రహ శిఖర పునఃప్రతిష్ఠాపన కార్యక్రమంతో ముగుస్తుందన్నారు. ముఖ్యఅతిథులుగా హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎంపీలు వి. హనుమంతరావు, ఎం. అంజన్ కుమార్‌యాదవ్, మాజీ మంత్రి సి. కృష్ణాయాదవ్ పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

కారు ఢీకొని యువకుడి మృతి

కవాడిగూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కారు ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. దోమలగూడ సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బాగ్‌అంబర్‌పేట రామకృష్ణానగర్‌కు చెందిన డి. సోమయ్య మేనల్లుడు పి. సంజయ్(24)ట్యాంక్‌బండ్ నుంచి రాణీగంజ్ వైపు వెళ్తున్నాడు. ఆదివారం తెల్లవారు జామున 4గంటల సమయంలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం సమీపంలో సంజయ్ ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. బంధువు దూదిగాని చంద్రశేఖర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుడు ఎ. అజయ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు

'ప్రవాహోత్సవం' ఆవిష్కరణ



అల్లూరి గౌరీలక్ష్మి రచించిన ప్రవాహోత్సవం కవితా సంపుటిని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ సి. భవానీదేవి ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, డాక్టర్ కొండపల్లి నీహారిణి, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, రమా శాండిల్య, పుట్ల నాగలక్ష్మి, భార్గవి, రాజు, కవులు, కవయిత్రులు పాల్గొన్నారు. - రాంనగర్, ఆంధ్రజ్యోతి


జైనుల ర్యాలీ



జైన్ మత స్థాపకుడు వర్ధమాన్ మహావీరుడి జయంతి సందర్భంగా ఆదివారం కాచిగూడలో జైన్ మతస్థులు ర్యాలీ నిర్వహించారు. లింగంపల్లి సమీపంలో జైన్ మందిర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ చప్పల్ బజార్, కుత్బిగూడ, నింబోలిఅడ్డ, కాచిగూడ రైల్వే స్టేషన్ వరకు చేరుకుంది. ర్యాలీలో జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. - బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి

పొంగుతున్న డ్రైనేజీలు.. దుర్వాసనతో ప్రజల ఇబ్బంది

రాంనగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ, జలమండలి అధికారుల పర్యవేక్షణ లోపం, సిబ్బంది నిర్లక్ష్యంతో అడిక్‌మెట్ డివిజన్ సత్యానగర్ కాలనీలో డ్రైనేజీలు పొంగి వీధుల్లో మురికినీరు పారుతోంది. దుర్వాసనతో ప్రజలు ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీ అసోసియేషన్ సభ్యులు వాపోయారు. కాలనీలో చెత్తా చెదారాన్ని కూడా తొలగించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్ సునీతా ప్రకాష్‌గౌడ్, కాలనీలో నివసిస్తున్న ఎంపీ ఆర్. కృష్ణయ్యకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని కాలనీ అసోసియేషన్ వెల్ఫేర్ అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి, రజన్‌బాబు తెలిపారు. సమస్యను పరిష్కరించకపోతే జలమండలి, జీహెచ్ఎంసీ కార్యాలయాల వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు.


సత్యానగర్‌లో రోడ్డుపై డ్రేనేజీ నీరు, చెత్తా చెదారం